శనివారం 24 ఆగస్టు 2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/



విలేకరులు కావలెను

RNI NO T/TG/2024/1093

Cell : 7013794396

అతితక్కువ కాలంలో 65వేలకు పైగా రీడర్ల మనసు దోచుకున్న ఇయ్యాల్టి న్యూస్ లోకల్ 2 గ్లోబల్ ... ఈ పేపర్ డైలీ పత్రికలో పని చేయుటకు తెలంగాణ వ్యాప్తంగా విలేకరులు కావలెను. కనీస విద్యార్హత కలిగి జర్నలిజంపె ఆసక్తి, తెలుగులో టైప్ చేయగలవారై ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలతో పాటు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి.

OFFICE ADDRESS
RRR MEDIA, PATELNGAR, AMBARPET, HYD-500013
email id.ramannews9@gmail.com





వైద్య సిబ్బంది నిర్లక్ష్యం.. కుర్చీలోనే మహిళ డెలివరీ 2లో




కోల్‌కతా ఘటన కేసులో వెలుగులోకి విస్తుపోయే విషయాలు 2లో



తల్లి సమాధి దగ్గర రా అమ్మా అంటూ ఏడుస్తున్న చిన్నారి... కన్నీరు పెట్టిస్తున్న దృశ్యం 3లో



కేజ్రీవాల్‌కు మరోసారి ఎదురుదెబ్బ.. బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా 3లో

# ఢిల్లీ టూర్‌లో సీఎం రేవంత్ బిజీ బిజీ

## కాంగ్రెస్ పెద్దలతోపాటు పలువురు కేంద్ర మంత్రులతో భేటీ...



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 23: ఢిల్లీ టూర్ లో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి బిజీ బిజీగా గడిపారు. ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీతో ఆయన సమావేశమయ్యారు. అనంతరం రాష్ట్ర సమస్యలపై పలువురు కేంద్రమంత్రులతో భేటీ అయి చర్చించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ తదితరులతో గంట పాటు సాగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులు, కొత్త పీసీసీ అధ్యక్షుడి నియామకం, మంత్రి మండలిలో మార్పులు చేర్పులపై ఈ భేటీలో చర్చించినట్లు సమాచారం. రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణకు రాహుల్, ప్రియాంక, సోనియాగాంధీలను ఆహ్వానించారని, అలాగే రెండు లక్షల రుణ మాఫీ చేసినందుకు వరంగల్?లో నిర్వహించ తలపెట్టిన కృతజ్ఞత సభకు రాహుల్ గాంధీని ఆహ్వానించినట్లు తెలుస్తోంది.

**కేంద్రమంత్రులతో భేటీ :**

ఈ భేటీ అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, కేంద్ర టెలికాం, కమ్యునికేషన్లశాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో భేటీ అయ్యారు. టీ-ఫైబర్ ప్రాజెక్టును భారత్ నెట్ ఫేజ్ 3గా మార్చేందుకు సమర్పించిన డీపీఆర్‌ను ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. 65,000 ప్రభుత్వ సంస్థలకు జీ2జీ, జీ2సీ సేవలు అందించడం. గ్రామీణ ప్రాంతాల్లో రూ.63 లక్షల గృహాలకు, పట్టణ ప్రాంతాల్లో రూ.30 లక్షల గృహాలకు నెలకు కేవలం రూ. 300కే ఇంటర్నెట్, కేబుల్ టీవీ, ఈ-ఎడ్యుకేషన్ సేవలు టీ- ఫైబర్ ప్రధాన ఉద్దేశమని కేంద్రమంత్రికి వివరించారు. టీ-ఫైబర్?కు రూ. 1779 కోట్ల మేర వడ్డీ లేని దీర్ఘకాలిక రుణాన్ని ఇవ్వాలని కేంద్ర మంత్రి సింధియాకు విన్నవించారు. అనంతరం కేంద్ర క్రీడలశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయతో సీఎం రేవంత్ భేటీ అయ్యారు. స్పోర్ట్స్ యూనివర్సిటీకి ఆర్థికసాయం చేయాలని, ఖేలో ఇండియా పథకం నిధుల పెంచాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో క్రీడల నిర్వహణకున్న వసతులు, స్టేడియాలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల గురించి వివరించారు. గతంలో హైదరాబాద్ ఆతిథ్యం ఇచ్చిన క్రీడల గురించి వివరించిన సీఎం, వచ్చే ఏడాది జరిగే ఇండియా యూత్ గేమ్స్ అవకాశం ఇవ్వాలని కోరారు. అలాగే భవిష్యత్‌లో కామన్‌వెల్త్ గేమ్స్ నిర్వహించే అవకాశం ఇవ్వాలని విన్నవించారు.




## సమ్మె విరమించిన తెలంగాణ జూడాలు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 23: తెలంగాణలో గత కొన్నిరోజులుగా సమ్మె చేస్తున్న జూనియర్ డాక్టర్లు.. శుక్రవారం సమ్మె విరమించారు. బెంగాల్ ట్రైనీ వైద్యురాలి హత్యాచార ఘటన అనంతరం దేశవ్యాప్తంగా సమ్మె చేస్తున్నారు జూనియర్ డాక్టర్లు. వైద్యుల రక్షణ కోసం కొత్త చట్టం చేయాలంటూ ఆగస్ట్ 14 నుండి దేశవ్యాప్త సమ్మెకు దిగారు జూడాలు. ఈ కేసు సీబీఐ చేతికి వెళ్ళి దర్యాప్తు జరుగుతుండగానే, సుప్రీం కోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరించి విచారణ చేపట్టింది. విచారణలో బెంగాల్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కోర్ట్.. జూనియర్ డాక్టర్లను సమ్మె విరమించాలని ఆదేశాలు జారీ చేసింది. సుప్రీం కోర్ట్ ఆదేశాలతో తమ సమ్మె విరమించి వీధుల్లో చేరుతున్నారు వివిధ రాష్ట్రాల జూడాలు. తెలంగాణలో కూడా గత 10 రోజుల నుండి సమ్మెలో పాల్గొంటున్న జూడాలు, సమే విరమించి తిరిగి వీధుల్లో చేరారు. కాగా ఈ ఘటన అనంతరం ప్రతీ రాష్ట్రం విడిగా డాక్టర్ల రక్షణకు ఆయా ఆసుపత్రులు కొన్ని నియమ నిబంధనలు పాటించాలని ఉత్తర్వులు జారీ చేస్తున్నాయి.

## మా సహనాన్ని పరీక్షిస్తే భవిష్యత్‌లో చర్యకు ప్రతిచర్య ఉంటుంది :కేటీఆర్ వార్నింగ్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 23: రుణమాఫీపై చర్చకు రావాలని తాము సీఎం రేవంత్‌రెడ్డికి సవాలు విసిరితే ఆయన ఢిల్లీకి పారిపోయారని మాజీమంత్రి కేటీఆర్? ఎద్దేవా చేశారు. కొండారెడ్డిపల్లిలో ఇద్దరు మహిళా జర్నలిస్టులు రుణమాఫీ గురించి అడిగితే వారిపై కాంగ్రెస్ గుండాలు దాడి చేశారని ధ్వజమెత్తారు. మహిళా జర్నలిస్టులపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి డిమాండ్? చేశారు. రుణమాఫీ వాస్తవాలను బయటపెడుతున్నందుకు దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదనే విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుంచుకోవాలని హితవు పలికారు. భవిష్యత్‌లో చర్యకు ప్రతిచర్య ఉంటుందని డీజీపీకి ఫిర్యాదు చేశామని కేటీఆర్ తెలిపారు. తమ సహనాన్ని పరీక్షిస్తే చర్యకు ప్రతిచర్య తప్పదని హెచ్చరించారు. కొందరు పోలీసు అధికారులను మంత్రుల బర్త్‌డే కార్యక్రమాల్లో తరలిస్తున్నారని ఆరోపించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమంగా ఉన్న భవనాలన్నీ కూల్చాల్సిందేనని ఉద్ఘాటించారు. పొంగులేటి, వివేక్, మధుయాష్కీ, గుత్తా సుఖేందర్‌రెడ్డి భవనాలు కూడా కూల్చాల్సిందేనని వ్యాఖ్యానించారు.

## ఉక్రెయిన్-రష్యా చర్చించుకోవాలి

### కీవ్‌లో ప్రధాని మోదీ ఉద్ఘాటన




ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 23: ఉక్రెయిన్-రష్య మధ్య నెలకొన్న వివాద చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే పరిష్కరించుకోవాలని భారత్ మరోసారి స్పష్టం చేసింది. ఇరు దేశాలు సంప్రదింపులు జరపాల్సిన అవసరం ఉందని. అన్నివిధాల సహాయం చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. కొనసాగుతోన్న వేళ ఉక్రెయిన్‌లో నిలిచిన ప్రధాని మోదీ.. ఆ దేశ అధ్యక్షుడు జెలెన్స్కీ యుద్ధం అనేక విషయాలపై చర్చించినట్లు. ఈ ప్రాంతంలో శాంతి నెలకొల్పేందుకు భాగస్వామ్య పక్షాల మధ్య వాస్తవిక సంప్రదింపులు అవసరమని పునరుద్ఘాటించినట్లు. మోదీ ఉక్రెయిన్ పర్యటన చరిత్రాత్మకమని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ పేర్కొన్నారు. ఇక్కడ త్వరగా శాంతి నెలకొల్పేందుకు అన్ని విధాలుగా సహకరించేందుకు భారత్ సిద్ధంగా ఉందని అధ్యక్షుడు జెలెన్స్కీకి మోదీ తెలిపారు. భేటీ సందర్భంగా సైనిక స్థితిగతులు, ఆహార, ఇంధన భద్రతతో పాటు శాంతిని నెలకొల్పే మార్గాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించుకున్నారు. మరోవైపు, గ్లోబల్ పీస్ సమ్మిట్‌లో తన భాగస్వామ్యాన్ని కొనసాగించాలని భారత్‌ను ఉక్రెయిన్ కోరినట్లు చెప్పారు.

**భారత్-ఉక్రెయిన్ మధ్య 4 ఒప్పందాలు**

జెలెన్స్కీతో భేటీ సందర్భంగా ఇరు దేశాల మధ్య నాలుగు ఒప్పందాలు కుదిరినట్లు భారత ప్రభుత్వం ప్రదర్శించింది. వ్యవసాయం, ఆరోగ్యం, సంస్కృతి, మానవతా సాయం పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయించుకున్నట్లు. ద్వైపాక్షిక సంబంధాలతో పాటు వాణిజ్యం, ఆర్థిక అంశాలు, రక్షణ రంగం, మాస్యూటికల్స్, వ్యవసాయం, విద్య గురించి ఇరువురు నేతలు చర్చించుకున్నారని, ఉక్రెయిన్‌లో యుద్ధానికి సంబంధించిన సంబంధాన్ని ఎక్కువగా చర్చించుకున్నట్లు సమాచారం.

## మోదీ-జెలస్కీ ఆలింగనంపై విమర్శలు..

### ఘాటుగా రిప్లై ఇచ్చిన భారత్



ఇయ్యాల్టి న్యూస్,వెబ్ డెస్క్, ఆగస్టు 23: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను ప్రధాని మోదీ ఆలింగనం చేసుకోవడంపై పలు పాశ్చాత్య దేశాల నుంచి గతంలో విమర్శలు వచ్చాయి. తాజాగా మోదీ ఉక్రెయిన్ పర్యటన నేపథ్యంలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ముందు ఇదే విషయం ప్రస్తావనకు వచ్చింది. ఘాటుగా స్పందించిన జైశంకర్ "మా ప్రాంతంలో ఒకరినొకరు భేటీ అయినప్పుడు ఆలింగనం చేసుకోవడం సహజం. ప్రజా సంబంధాలలో భాగం. భారతీయ సంస్కృతిని మరింత ఇనుమడింపజేస్తుంది. ఇప్పుడు జెలెన్స్కీ కూడా మోదీని ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఇది మీ సంస్కృతిలో భాగం కాకపోవచ్చు. ఈ విషయంలో మన మధ్య సాంస్కృతిక అంతరమని' అనుకుంటున్నా" అని పుతిన్-మోదీ హగ్‌పై ప్రశ్నించిన ఓ పాశ్చాత్య మీడియా ప్రతినిధికి జైశంకర్ ఘాటు సమాధానం ఇచ్చారు.

## తీహార్ జైల్లో కవితతో హరీశ్‌రావు ములాఖత్ .. ఆరోగ్య పరిస్థితిపై ఆరా



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 23: ఎమ్మెల్సీ కవితతో మాజీ మంత్రి హరీశ్ రావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర శుక్రవారం ములాఖత్ అయ్యారు. తీహార్ జైల్లో ఆమెను కలిసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. కాగా.. గురువారం జైలులో అస్వస్థతకు గురైన కవితకు ఢిల్లీ ఎయిమ్స్ డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. కాగా... ఈనెల 27న లిక్కర్ కేసులో కవిత బెయిల్ పిటిషన్ పై సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది.**

## వీడిన సస్పెన్స్.. కొత్త టీపీసీసీ చీఫ్‌గా ఎవరంటే..?




ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 23:తెలంగాణ కాంగ్రెస్ కొత్త అధ్యక్షుడి మార్పుపై సస్పెన్స్‌కు తెరపడింది. బీసీ నేత వైపే పార్టీ అధిష్టానం మొగ్గు చూపింది. అందరూ ఊహించిన విధంగానే పార్టీ పగ్గాలను బీసీ నేత, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్‌కు అప్పగించారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో శుక్రవారం ఏఐసీసీ పెద్దలు నిర్వహించిన భేటీలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది. దీనిపై ఏ క్షణంలోనైనా అధికారిక ప్రకటన వెలువడనుంది.ముందుగా మరో బీసీ నేత, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన మధుయాష్కీ గౌడ్‌కు ఇస్తారని అంతా భావించారు. అంతకుముందు రాష్ట్ర ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు పేరు సైతం వినిపించింది. అయితే ముఖ్యమంత్రిగా రెడ్డి, డిప్యూటీ సీఎంగా ఎస్సీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తులు ఇప్పటికే కీలక బాధ్యతల్లో ఉండటంతో బీసీ సామాజికవర్గానికి చెందిన మహేశ్ కుమార్ గౌడ్‌కు పార్టీ పగ్గాలు ఇవ్వాలని అధిష్టానం భావించి నిర్ణయం తీసుకున్నది. ఈ నిర్ణయం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి ఉపయోగకరంగా ఉంటుందనే అభిప్రాయానికి వచ్చారు.

## నగదు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ వలలో కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్..



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 23:ఏసీబీ వలలో మరో అవినీతి అధికారి చిక్కారు. లంచం తీసుకుంటూ హైదరాబాద్ నారాయణగూడ సర్కిల్ కు చెందిన డిప్యూటీ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ బి.వసంత ఇందిర రెడ్ హ్యాండెంట్ గా ఏసీబీకి పట్టుబడ్డారు. ఒక వ్యక్తి ఖాతాల్లోని వ్యత్యాసాలను పట్టించుకోకుండా ఉండటం కోసం సదరు వ్యక్తి నుంచి ఇందిర వసంత రూ.35 వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా శుక్రవారం ఆమెను ట్రాప్ చేసిన అధికారులు.. లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు.**

ఈ-పేపర్ తెలుగు డైలీ
ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

## బి.మోహిన్ సింగ్ కు సన్మానించిన ట్రస్మా ప్రతినిధులు



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 23: సిద్దిపేట జిల్లా గజ్వేల్ జీడీఆర్ స్కూల్లో ట్రస్మా ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో అంబర్ పేట గాంధీ హైస్కూల్ ఛైర్మన్, రాష్ట ఎడ్యుటైన్‌మెంట్ కంటెంట్ సర్వీసెస్ సలహాదారు బి.మోహన్ సింగ్‌ని సన్మానిస్తున్న ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు సాదుల మధు సూదన్, ప్రతినిధులు..




### ఏపీ ప్రజలకు సీఎం చంద్రబాబు శుభవార్త...

# రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ , ఆగస్టు 23: ఏపీ ప్రజలకు సీఎం చంద్రబాబు శుభవార్త చెప్పారు. వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు వేస్తామని.. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపల్లి మండలం వానపల్లిలో శుక్రవారం గ్రామసభలో పాల్గొని సీఎం చంద్రబాబు ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని పంచాయతీల్లో 17500కిలో మీటర్లు సీసీ రోడ్లు వేస్తామన్నారు. మట్టి అంటకుండా బయటకు వెళ్లేలా చేస్తామన్నారు. 10వేల కిలోమీటర్లు మురికి కాల్వలు నిర్మిస్తామని చెప్పారు. రాష్ట్రంలో ఒక పద్ధతి ప్రకారం అభివృద్ధి పనులు గ్రామాల్లో చేపడతామన్నారు. రీ సైక్లింగ్‌తో చెత్త ద్వారా సంపద క్రియేట్ చేస్తున్నామని చెప్పారు. ప్రతి కుటుంబానికి గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్ల భూమి ఇళ్ల స్థలంగా ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరికీ ఇళ్లు కట్టించే భాధ్యత తీసుకుంటున్నామని.. గత ఐదేళ్లుగా రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయని మండిపడ్డారు. గత నాయకుడు ఏనాడైనా గ్రామ సభ పెట్టాడా అంటూ చంద్రబాబు ప్రశ్నించారు. జనంలోకి రావాలంటే పరదాలు,, చెట్లు నరికి వేయడం.. ఇదేమీ దారుణమంటూ విమర్శించారు. నరేగాలో ఎంతమందికి పని కావాల్సిన కల్పిస్తామన్నారు. రూ.4,550 కోట్లతో గ్రామీణ అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. 2019- 24 చీకటి రాజ్యం నడిచిందని.. నరేగ నిధులు దొంగ బిల్లులతో దోచుకున్నారని ఆరోపించారు.



## పాలమూరు డీసీసీబీ హస్తగతం.. చైర్మన్ ఏకగ్రీవం..!

ఇయ్యాల్టి న్యూస్, జడ్చర్ల , ఆగస్టు 23: ఉమ్మడి పాలమూరు జిల్లా డీసీసీబీ కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లిపోయింది. డీసీసీబీ చైర్మన్‌గా పాన్‌గల్ సింగిల్ విండో చైర్మన్ మావిళ్ళపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి శుక్రవారం ఏకగ్రీవంగా ఎంపిక య్యారు. నాలుగున్నరేళ్ల క్రితం జరిగిన ఎన్నికలలో బీఆర్ఎస్ ఏకంగా 13 స్థానాలను గెలుచుకొని డిసిసిబి చైర్మన్ పదవిని దక్కించుకుంది. చైర్మన్ గా ఉన్న నిజాం పాషా అనారోగ్యానికి గురి కావడంతో.. ఇటీవల ఆయన తన పదవికి రాజీనామా చేశారు. దాంతో చైర్మన్ ఎంపిక అనివార్యం అయ్యింది. అసెంబ్లీ ఎన్నికల అనంతరం జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో బిఆర్ఎస్ నుండి గెలుపొందిన మెజారిటీ డైరెక్టర్లు కాంగ్రెస్ వైపు వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం ఎన్నికల ప్రక్రియ ఆరంభం అయ్యింది. నామినేషన్ల ప్రక్రియ ముగిసే వరకు విష్ణువర్ధన్ రెడ్డి ఒక్కరే నామినేషన్ వేయడంతో.. సంబంధిత ఎన్నికల అధికారులు ఎన్నిక ఏకగ్రీవం అయినట్లుగా ప్రకటించారు. మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉండగా ఇద్దరు డైరెక్టర్లు మినహాయించి 11 మంది డైరెక్టర్లు ఎన్నికలకు హాజరయ్యారు. చైర్మన్ గా ఎంపికైన విష్ణువర్ధన్ రెడ్డిని ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు ఎన్నం శ్రీనివాసరెడ్డి, జి.మధుసూదన్ రెడ్డి, శ్రీహరి, మెగా రెడ్డి, అనిరుద్ రెడ్డి, పరిణికా రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేద్ ఉల్లా కొత్వాల్, డైరెక్టర్లు, పార్టీ శ్రేణులు అభినందించారు.

### చాలా పక్కాగా ప్లాన్ చేశారు..

# హెచ్ఐవీ టెస్ట్ తర్వాతే వ్యభిచారం..ఎలా చిక్కారంటే..?



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 23: భాగ్యనగరంలో మరో బిగ్గెస్ట్ బ్రోతల్ దందా బయటపడింది. రెడ్‌లైట్ ఏరియాను మించిన డర్టీ పిక్చర్ వెలుగులోకి వచ్చింది. బిజినెస్ మొత్తం ఆన్‌లైన్‌లోనే. వాట్సాప్, టెలిగ్రామ్, వెబ్‌సైట్‌లో అమ్మాయిల ఫొటోలు చూసుకోవడం, నచ్చితే బుక్ చేసుకోవడం అంతే!. లొకాంటో, సొక్కా, టెలిగ్రామ్, వీడియో కాల్స్ ద్వారా ఈ సెక్స్ రాకెట్‌ను నడిపిస్తున్నట్టు గుర్తించారు పోలీసులు. హైటెక్ మాటున హైఫైగా సాగుతోన్న ఇంటర్నేషనల్ సెక్స్‌రాకెట్‌ను గచ్చిబౌలి పోలీసులు ఛేదించారు. ఆన్‌లైన్ ద్వారా వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠాను గచ్చిబౌలి పోలీసులు అరెస్ట్ చేశారు. కొండాపూర్‌లోని ఓ ఇంట్లో జీం3 బిల్డింగ్‌ను అద్దెకు తీసుకుని వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పక్కా సమాచారంతో దాడి చేసిన పోలీసులు, 17 మంది విదేశీ యువతులకు విముక్తి కలిగించి, సేఫ్ హౌస్‌కు తరలించారు. నిర్వాహకుడు శివకుమార్‌తో పాటు ఇద్దరు విటులను అరెస్టు చేసినట్టు మాదాపూర్ ఏసీపీ తెలిపారు. ఓ వెబ్‌సైట్ ద్వారా ఈ ముఠా వ్యభిచారం నిర్వహిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. నిందితుడి వద్ద నుంచి నాలుగు సెల్‌ఫోన్లు, 25 హెచ్ఐవీ పరీక్ష కిట్లు, హుక్కా పాట్స్ స్వాధీనం చేసుకున్నారు. అమ్మాయిలు అందరూ విదేశీయులే. కెన్యా, ఉగాండా, టాంజానియా దేశస్థులు. మొత్తం 17మంది. ఎప్పటికప్పుడు అమ్మాయిలను ఇంపోర్ట్ చేసుకోవడం.. వాళ్ల ఫొటోలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసి, విటులను ఎట్రాక్ట్ చేస్తున్నాడు బ్రోతల్ శివకుమార్. లొకాంటో, సొక్కా, టెలిగ్రామ్, వీడియో కాల్స్ ద్వారా ఈ సెక్స్‌రాకెట్‌ను నడిపిస్తున్నట్టు గుర్తించారు పోలీసులు. వాట్సాప్, వెబ్‌సైట్‌లో అమ్మాయిల ఫొటోలు చూసుకోవడం, నచ్చితే బుక్ చేసుకోవడం అంతే!. పోలీసులకు అనుమానం రాకుండా ప్రోసెస్ మొత్తం ఆన్‌లైన్‌లోనే కానిచ్చేస్తున్నారు బ్రోకర్లు.



## హైదరాబాద్‌లో విచిత్రం.. ఓ ఇంటి ముందే వర్షం, వైరల్ వీడియో

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 23: హైదరాబాద్‌లో విచిత్రం చోటు చేసుకుంది. ఓ ఇంటి ముందు మాత్రమే వర్షం కురవగా స్థానికులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ వీడియో తాజాగా నెట్టింట వైరల్ అవుతోంది. ఓ చోట వర్షం పడితే మరో చోట వర్షం పడకుండా ఉండడం చూశాం. ఓ చోట భారీ వర్షం పడితే మరో చోట మేఘాలు కమ్ముకోవడం తెలుసు. అదే ఓ చోట వర్షం పడుతుంటే మరో చోట ఎండ కాయడమూ చూశాం. అలాగే, ఎండా వాన రెండూ ఒకేసారి పడడం కూడా మనం చూశాం. అయితే, హైదరాబాద్‌లో గురువారం ఓ విచిత్రం జరిగింది. కేవలం ఓ ప్రాంతంలో 10 మీటర్ల పరిధిలో మాత్రమే వర్షం పడింది. హైదరాబాద్ - మురద్‌నగర్ కాలనీలో మేఘానికి చిల్లు పడిందా అన్న రీతిలో కేవలం ఒక్క ఇంటి ముందే ఆరడుగుల వ్యాసార్థంలో వర్షం పడింది. దీన్ని చూసిన స్థానికులు ఆశ్చర్యానికి గురయ్యారు. దీన్ని వీడియో తీసి నెట్టింట పోస్ట్ చేయగా వైరల్ అవుతోంది. దీన్ని చూసిన నెటిజన్లు భిన్నంగా స్పందిస్తూ కామెంట్స్ చేస్తున్నారు.

# వైద్య సిబ్బంది నిర్లక్ష్యం.. కుర్చీలోనే మహిళ డెలివరీ..



ఇయ్యాల్టి న్యూస్, నల్గొండ , ఆగస్టు 23: నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యంతో అశ్విని అనే మహిళ కుర్చీలోనే డెలివరీ అయింది. శుక్రవారం తెల్లవారు జామున ఘటన చోటు చేసుకుంది. పురిటి నొప్పులతో వచ్చిన మహిళను ఆస్పత్రిలో చేర్చుకోవడానికి వైద్య సిబ్బంది నిరాకరించింది. పురిటి నొప్పులు వస్తున్నాయని చెప్పినా సిబ్బంది ఆసుపత్రిలో చేర్చుకోవడానికి ఒప్పుకోకపోవడంతో.. గర్భిణీ అశ్వనీ కుర్చీలో కూర్చుండగానే తీవ్ర రక్తస్రావం అయింది. దీంతో రక్తస్రావం చూసిన వైద్యులు, వైద్య సిబ్బంది ఒక్కసారిగా పరుగులు పెట్టి నానా హాంగామా చేశారు. అయితే, నేరేడుగోమ్మకు చెందిన అశ్వినీకి పురిటి నొప్పులు రావడంతో దేవరకొండలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో నల్లగొండ జిల్లా కేంద్రానికి తరలించారు. మూడవ కాన్పుకు పురిటి నొప్పులతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ పట్ల నిర్లక్ష్యం వహించిన వైద్యుల తీరుపై బాధితురాలి కుటుంబ సభ్యులు మండిపడుతున్నారు. తక్షణమే వైద్య సిబ్బందిని సస్పెండ్ చేయాలంటూ బాధితురాలి కుటుంబ సభ్యులు, బంధువులు హస్పటల్ ముందు ఆందోళనకు దిగారు.



### కుంగిన మ్యాన్ హోల్..

## దగ్గరుండి సమస్య పరిష్కరించిన బీజేపీ నేత యశ్వంత్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 23:అంబర్ పేట డివిజన్ ప్రేమ్ నగర్ శివాలయం గల్లీలో రోడ్డుపై మ్యాన్ హోల్ కుంగింది. రోడ్డుపై మ్యాన్ హోల్ కుంగుబాటుకు గురికావడంతో బస్తీ వాసులు, వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. ఈ విషయాన్ని స్థానికులు బీజేపీ నేత యశ్వంత్ దృష్టికి తేవడంతోఆయన శుక్రవారం సమస్య పరిశీలించారు. ఆయన వెంటనే జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడి కుంగిన మ్యాన్ హోల్‌కు మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరించారు. జీహెచ్ఎంసీ వర్క్ఇన్ స్పెక్టర్ దుర్గ, రాజేష్, రవి ఉన్నారు.

## మహిళా జర్నలిస్టులపై దాడి.. నాగర్‌కర్నూల్ పోలీసుల నుంచి నివేదిక కోరిన మహిళా కమిషన్



ఇయ్యాల్టి న్యూస్, నాగర్ కర్నూల్, ఆగస్టు 23: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో ఇద్దరు మహిళా జర్నలిస్టులపై గురువారం జరిగిన దాడిని వివిధ వర్గాలు ఖండించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ నాగర్‌కర్నూల్ పోలీసులను రిపోర్టు కోరింది. ప్రజలు, ముఖ్యంగా జర్నలిస్టు సంఘాలు మరియు మహిళా జర్నలిస్టులు ఈ సంఘటనను ఖండిస్తూ, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ నేరాన్ని గుర్తించింది. కమిషన్ చైర్‌పర్సన్ శారద నెరెళ్ల ఎక్స్ లో పోస్ట్ చేసారు: "నమోదైన నేరాన్ని మహిళా కమిషన్ గుర్తించింది. ఈ వ్యవహారంలో న్యాయమైన, త్వరితగతిన విచారణ జరిగేలా చూడాలని నాగర్‌కర్నూల్ ఎస్పీకి లేఖ రాశాను. సవివరమైన చర్య తీసుకున్న నివేదికను కమిషన్‌కు వీలైనంత త్వరగా అంచనా వేయాలి. ఈ ఘటనను ఖండిస్తూ, నేరానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన మహిళా జర్నలిస్టుపై ఆమె స్పందించారు. అంతకుముందు రోజు ఉదయం ఇద్దరు జర్నలిస్టులు ఆవుల సరిత, విజయారెడ్డిలు మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌ని ఆమె కార్యాలయంలో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సమావేశంలో బాధ్యులపై చర్యలు తీసుకుంటామని నెరెళ్ల హామీ ఇచ్చారు.


## సికింద్రాబాద్ ప్యారడైజ్ హెూటల్‌లో ఫైర్ యాక్సిడెంట్..

### బిర్యానీ వదిలి జనం బాగో బాగో..



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , ఆగస్టు 23: మిట్ట మధ్యాహ్నం వేళ.. కడుపులో నకనకలాడే కస్టమర్లు రుచికరమైన బిర్యానీని కడుపారా ఆరగిద్దామని భావించారు. బిల్లు చెల్లించి బిర్యానీ కోసం ఎదురు చూడసాగారు. కాసేపటికి వేడి వేడి బిర్యానీని సర్వర్లు తెచ్చి ప్లేట్లల్లో వడ్డించారు. ఇష్టమైన బిర్యానీని తినే టైమ్‌కు ఒక్కసారిగా ప్యారడైజ్ హెూటల్ భవనానికి మంటలు అంటుకున్నాయి. సెల్లార్‌లోని జనరేటర్ నుంచి వచ్చిన మంటలు క్షణాల్లో ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. బిర్యానీ భోజనాలు వదిలి ఇంతలో ఎటు వాళ్ళు అటు పరుగెత్తారు.సికింద్రాబాద్ ప్యారడైజ్ హెూటల్‌లోని సెల్లార్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. జనరేటర్ నుంచి అంటుకున్న మంటలు బిల్డింగ్ మొత్తం పొగలు కమ్ముకున్నాయి. వెంటనే అప్రమత్తమైన హెూటల్ సిబ్బంది అగ్నిమాపక అధికారులకు సమాచారమిచ్చారు. దీంతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. హెూటల్లో భోజనం చేస్తున్న వారిని బయటకు పంపి ప్రాణం నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నారు. సెల్లార్ నుండి పెద్ద ఎత్తున పొగలు దట్టంగా రావడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనలో పలువురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా, వరుసగా సికింద్రాబాద్ ప్రాంతంలో అగ్నిప్రమాదాలు జరుగుతుండటం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## వయనాడు వరద బాధితులకు అండగా అమ్మ ఫౌండేషన్



ఇయ్యాల్టి న్యూస్, ములుగు, ఆగస్టు 23: కేరళ వయనాడు వరద బాధితులకు ములుగు జిల్లాకు చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ అమ్మ ఫౌండేషన్ అండగా నిలిచింది. శుక్రవారం అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పీర్ల కృష్ణ బాబు మంత్రి సీతక్కను కలసి వయనాడు వరద బాధితులకు తమ వంతు సాయంగా రూ.50వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కష్టాల్లో ఉన్నవారికి సాయం చేయడంలో ఉన్న సంతృప్తి మరెందులో లేదన్నారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నేషనల్, ఇంటర్నేషనల్ , క్రైం, వైరల్ న్యూస్

ఇయ్యాలి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

శనివారం 24 ఆగస్టు 2024



# స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, ఆగస్టు 23:దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం స్వల్ప లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మన మార్కెట్లపై ప్రభావం చూపాయి. ఐటీ రంగంలో అమ్మకాలు కూడా సూచీలను ఒత్తిడికి గురి చేశాయి. శుక్రవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 33 పాయింట్ల లాభంతో 81,086కి చేరుకుంది. నిఫ్టీ 12 పాయింట్లు పెరిగి 24,823 వద్ద స్థిరపడింది.బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:టాటా మోటార్స్ (1.53%), సన్ ఫార్మా (1.44%), భారతి ఎయిర్ టెల్ (1.33%), ఐసీఐసీఐ బ్యాంక్ (1.05%), మహీంద్రా అండ్ మహీంద్రా (0.97%).టాప్ లూజర్స్:టెక్ మహీంద్రా (-1.17%), ఏషియన్ పెయింట్స్ (-0.98%), టైటాన్ (-0.97%), ఇన్ఫోసిస్ (-0.94%), టీసీఎస్ (-0.80%)




## తిరుమలలో ఒంటిపై 25 కిలీలు నగలు...

### హల్చల్ చేసిన గోల్డెన్ బాయ్స్



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, ఆగస్టు 23:.పుణెకు చెందిన భక్తులు తిరుమలలోని వేంకటేశ్వర ఆలయానికి 25 కిలోల బంగారం ధరించి ప్రత్యేక పూజలు చేశారు. ఇకపోతే భక్తులు తమ భక్తిని ప్రదర్శించడానికి బంగారం ధరించాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ సంఘటన ఆలయ నిర్వాహకులకు, స్థానిక మీడియాకు కేంద్రంగా మారింది. కుటుంబ సమేతంగా ఆలయానికి వెళ్లి 25 కిలోల బంగారు ఆభరణాలను ప్రదర్శించారు.ఒక వీడియోలో ఇద్దరు పురుషులు, ఒక మహిళ, ఒక చిన్నారితో సహా కుటుంబ సభ్యులు ఆలయం వెలుపల బంగారు గొలుసులు ధరించి నిలబడి ఉన్నారు. పురుషుల మెడలో పెద్ద చైన్లు, బ్రాండెడ్ సన్ గ్లాసెస్ కూడా కనిపిస్తాయి. ఆ భక్తులు నానా సాహెబ్ వాగ్చోరె, సంజయ్ గుజర్లు. వీరిని మహారాష్ట్రలో సొంత పేర్లతో పిలిస్తే ఎవరూ గుర్తు పట్టారు. గోల్డెన్ బాయ్స్ అంటేనే వీళ్ళను గుర్తుపడతారు. వీరి ఒంటి నిండా కూడా బంగారు నగలే. మెడలో లావుపాటి బంగారు చైన్లను ధరించారు. వారు వీడియోలో మోచేతుల వరకూ బంగారు పట్టీలను ధరించారు. ఇకపోతే మరోవైపు వాళ్లతో పాటు వచ్చిన మహిళ బంగారుతో చేసిన చీరెను ధరించింది. వీరు ఇదివరకు కూడా హిందీ బిగ్ బాస్ హౌస్ లోనూ తళుకుమన్నారు.

## కమలా హారిస్ నామినేషన్ ఆమోదం.. ట్రంప్ కు వార్నింగ్



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 23:అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ డెమోక్రటిక్ పార్టీ నామినేషన్‌ను అధికారికంగా ఆమోదించారు. నవంబర్‌లో అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు హారిస్‌కు మధ్య ఎన్నికల్లో గట్టి పోటీ నెలకొంది. గురువారం రాత్రి చికాగోలో జరిగిన 'డెమోక్రటిక్ నేషనల్ కన్వెన్షన్' సందర్భంగా భారతీయ-ఆఫ్రికన్ సంతతికి చెందిన హారిస్ అభ్యర్థిత్వాన్ని అంగీకరించారు. దీంతో డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా బరిలోకి దిగిన రెండో మహిళా నాయకురాలిగా ఆమె నిలిచారు. ఆమె డొనాల్డ్ ట్రంప్‌ను కూడా లక్ష్యంగా చేసుకున్నారు.అమెరికాలో, ప్రపంచవ్యాప్తంగా ఉన్న మిలియన్ల మంది ప్రేక్షకులను ఉద్దేశించి, కమలా హారిస్ తన కథను చెప్పారు. ప్రసంగం సందర్భంగా ఆమె తన భర్త డగ్లస్ ఎమ్‌హాఫ్‌కు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వైస్ ప్రెసిడెంట్ పదవికి పోటీ చేస్తున్న టిమ్ వాల్జ్ కు మీరు గొప్ప వైస్ ప్రెసిడెంట్ అని నిరూపిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా కమలా హారిస్ మాట్లాడుతూ, ప్రతి అమెరికన్ తరపున, పార్టీ, జాతి, భాషలకు అతీతంగా, నా తల్లి తరపున తమ అసాధ్యమైన ప్రయాణాన్ని ప్రారంభించిన వారందరికీ ధన్యవాదాలు. నేను కష్టపడి పని చేసేవారు, కలలు కనేవారు, ఒకరినొకరు చూసుకునేవారు, భూమిపై ఉన్న గొప్ప దేశంలో మాత్రమే కథలు రాయగలిగే వారి కోసం నేను నడుస్తున్నాను.

## తల్లి సమాధి దగ్గర రా అమ్మా అంటూ ఏడుస్తున్నచిన్నారి

## కన్నీరు పెట్టిస్తున్న దృశ్యం



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 23: సృష్టిలో తల్లిప్రేమ వెలకట్టలేనిది. పశుపక్ష్యాదుల్లోనైనా మనుషులలోనైనా అమ్మ ప్రేమని తెలియజేసే ఎన్నో సంఘటలను గురించి తరచుగా వింటూనే ఉన్నాం. ఒక తల్లి వంద మంది పిల్లలని పెంచుతుంది అన్న సామెత గురించి తెలిసిందే.. పిల్లల కోసం వారి ఉన్నతి కోసం ఎన్నో కష్టనష్టాలను భరించే అమ్మ లేక పోతే ఆ పిల్లల జీవితం కష్టాల మయం. అందుకనే అమ్మకు ప్రథమ స్థానం ఇస్తూ మాతృదేవో భవ అంటూ కీరిస్తున్నాం.. అవును పిల్లలకు తల్లే సర్వస్వం. అమ్మ ఒక్క క్షణం కనిపించకపోతే పిల్లలు తల్లడిల్లిపోతారు. అమ్మ దగ్గర లేక పోతే అల్లాడుతూ వేదికేస్తారు. తల్లి లేకుండా పిల్లలు క్షణ కాలం కూడా ఉండలేరు. ఎంత మంది ఉన్నా.. ఎవరు వచ్చినా, ఎంత ఇచ్చినా, అమ్మ స్థానం ఎవరూ భర్తీ చేయలేరు. అమ్మని కోల్పోయిన వారి భాదను తీర్చలేరు. ఈ విషయం మరోసారి రుజువు చేస్తున్నాడు ఓ చిన్నారి బాలుడు. అమ్మ రామ్మా అంటూ తల్లిని పోగొట్టుకున్న ఓ చిన్నారి తల్లి సమాధి ముందు కూర్చుని అమ్మా.. ఓ అమ్మా%ా% అంటూ విలపిస్తున్న వీడియో వైరల్‌గా మారింది. ఈ దృశ్యం హృదయాన్ని కదిలిస్తోంది. కరిగిస్తోంది.

## కోల్‌కతా ఘటన కేసులో వెలుగులోకి విస్తుపోయే విషయాలు..



ఇయ్యాల్టి న్యూస్, వెస్ట్ బెంగాల్, ఆగస్టు 23:కోల్‌కతా అత్యాచారం కేసులో విచారణ కొనసాగుతోంది. కాగా.. ఈ ఘటనకు సంబంధించి మరో విషయం వెలుగులోకి వచ్చింది. ఆర్‌జి కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ రేప్ అండ్ మర్డర్ కేసులో ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్.. నేరం చేయడానికి ఒక రోజు ముందు ఆగస్టు 8న బాధితురాలిని ఛాతీ మందుల వార్డు వరకు ఫాలో అయినట్లు పోలీసులకు చెప్పాడు. ఈ క్రమంలో.. ఆసుపత్రి ఛాతీ వార్డులోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా.. 33 మంది వ్యక్తులు బాధితురాలితో పాటు మరో నలుగురు జూనియర్ డాక్టర్లను అదే పనిగా చూస్తున్నారు. సీసీటీవి ఫుటేజీలో నిందితుడు రాయ్ జూనియర్ డాక్టర్ల వైపు చూస్తుండటం కనిపించింది. కాగా.. బాధితురాలు ఆగస్టు 9న తన 36 గంటల షిఫ్ట్‌ను ముగించుకుని తెల్లవారుజామున 1 గంటలకు విశ్రాంతి తీసుకోవడానికి సెమినార్ హాల్‌కు వెళ్లింది. 2.30 గంటలకు సెమినార్ హాల్‌లో ఒక జూనియర్ డాక్టర్ ఆమెతో మాట్లాడారు. అనంతరం ఆమె నిద్ర పోదామని పడుకున్న తర్వాత నిందితులు ఈ ఘటనకు పాల్పడ్డారు. ఉదయం 4 గంటలకు సంజయ్ రాయ్ సెమినార్ హాల్‌లోకి వెళ్తునట్లు సీసీటీవీ ఫుటేజీలో కనిపించింది. ఈ క్రమంలో.. ఘటనా స్థలంలో ఉన్న సీసీటీవీ ఫుటేజీ, బ్లూటూత్ హెడ్‌సెట్ ఆధారంగా అతడిని అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు.. సీబీఐ నిందితుడికి సైకో ఎనాలసిస్ పరీక్షలు నిర్వహించగా, రాయ్ జంతు స్వభావం ఉన్న వ్యక్తి.. అతను పోర్న్ చూడటం అలవాటు చేసుకున్నాడని కనుగొన్నారు. అంతేకాకుండా.. అతన్ని విచారిస్తున్న సమయంలో.. నిందితుడు ఏమాత్రం భయపడలేదు, పశ్చాత్తాపం చెందలేదని.. మొత్తం సంఘటనను వివరించాడని ఒక అధికారి చెప్పారు. ఇదిలా ఉంటే.. ఈ ఘటనలో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెల్లడయ్యాయి. ట్రైనీ డాక్టర్ ను గొంతుకోసి చంపే ముందు ఆమెపై అత్యాచారం చేశారు. శరీరంపై 16 బాహ్య, 9 అంతర్గత గాయాలు గుర్తించారు. కాగా.. ఈ నేరంలో ఒకరి కంటే ఎక్కువ మంది ప్రమేయం ఉందని బాధితురాలి తండ్రి ఆరోపించారు.


## ట్యూషన్ నుంచి ఇంటికి వెళ్తున్న బాలికపై సామూహిక అత్యాచారం..

### బంద్‌కు విద్యార్థి సంఘాల పిలుపు



ఇయ్యాల్టి న్యూస్, క్రైం, ఆగస్టు 23: ట్యూషన్ ముగిసిన తర్వాత ఇంటికి తిరిగి వెళ్తున్న బాలికపై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. రోడ్డు పక్కన అపస్మారక స్థితిలో పడి ఉన్న బాధిత బాలికను గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. బాలికపై సామూహిక లైంగిక దాడి విషయం తెలియడంతో విద్యార్థి సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చాయి. అస్సాంలోని నాగోన్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గురువారం సాయంత్రం 14 ఏళ్ల బాలిక ట్యూషన్ తర్వాత ఇంటికి తిరిగి వెళ్తున్నది. మార్గమధ్యలో ముగ్గురు వ్యక్తులు ఆ బాలికను అడ్డుకున్నారు. ఆమెపై సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు.కాగా, రోడ్డు పక్కన అపస్మారక స్థితిలో పడి ఉన్న బాలికను గుర్తించిన స్థానికులు రక్షించారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో బాధిత బాలికను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు బాలికపై సామూహిక అత్యాచారం సంఘటనపై పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. శుక్రవారం బంద్‌కు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. సీఎం హిమంత బిస్వా శర్మ ఈ సంఘటనపై స్పందించారు. మానవత్వానికి వ్యతిరేకంగా జరిగిన నేరమని అభివర్ణించారు. నిందితులను వదిలిపెట్టబోమని, కఠినంగా శిక్షిస్తామని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## నేపాల్‌లో ఘోర ప్రమాదం.. నదిలో పడిపోయిన బస్సు.. 40మంది భారతీయుల గల్లంతు!



ఇయ్యాల్టి న్యూస్, క్రైం, ఆగస్టు 23: నేపాల్‌లో ఘోర ప్రమాదం జరిగింది. 40 మంది భారతీయులతో వెళ్తున్న బస్సు నదిలో పడిపోయింది. స్థానికుల సమాచారం మేరకు ఘటనాస్థలానికి చేరుకున్న అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. ఇప్పటి వరకు అందుతున్న సమాచారం మేరకు చాలా మంది మృతి చెందే అవకాశం ఉందని తెలుస్తోంది. నేపాల్ పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. 40 మంది భారతీయ ప్రయాణీకులతో వెళ్తున్న బస్సు తనహున్ జిల్లాలో మర్స్యంగ్డి నదిలో పడిపోయింది. బస్సు పోఖారా నుంచి ఖాట్మండుకు వెళ్తోంది. జిల్లా పోలీసు కార్యాలయం తనహున్ డీఎస్పీ దీప్‌కుమార్ రాయ ఈ విషయాన్ని ధృవీకరించారు. యూపీ ఎఫ్‌టీ 7623 నంబర్ ప్లేట్ ఉన్న బస్సు నదిలో పడిపోయిందని ఆయన చెప్పారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. పొఖ్రా నుంచి ఖాట్మాండు వెళ్తుండగా బస్సు నదిలో పడిపోయింది. వర్షాల కారణంగా సహాయకచర్యలకు ఆటంకం కలుగుతున్నట్లు స్థానిక అధికారులు చెబుతున్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ట్రావెల్స్ బస్సు శుక్రవారం ఉదయం నేపాల్‌లోని పొఖారా నుంచి ఖాట్మండుకు బయలుదేరింది. కొండల ప్రాంతంలో అదుపుతప్పిన బస్సు మర్స్యాంగ్డి నదిలో పడిపోయింది. సమాచార అందుకున్న అధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే ఆర్మీ, రెస్క్యూ బృందాలను రంగంలో దింపారు. వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. ప్రయాణికుల్లో ఇప్పటివరకు 16 మందిని కాపాడగా.. మరో 14 మంది మృతదేహాలను గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. గల్లంతైన వారి కోసం సహాయక చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదంపై ఉత్తరప్రదేశ్ రిలీఫ్ కమిషనర్ స్పందించారు.

## 'ఈమె సోకు తగలెయ్య..పిల్లలు చూస్తే దడుసుకుంటారు'...గిన్నిస్ రికార్డు కోసం నాలుకను రెండుగా చీల్చి...ఒళ్లంతా..?




ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 23: పుర్రెకో బుద్ధి అని పెద్దలు ఉత్తిగా అన్లేదు. ఇదిగో ఇలాంటి వాళ్లను చూస్తే అది నిజమనే అనిపిస్తుంది. గిన్నిస్ రికార్డ్ ఎక్కాలని ఓ యువతి చందమామలాటి రూపాన్ని ఛండాలం చేసుకుంది. ఒళ్లంతా పచ్చబొట్లు పొడిపించుకుంది. చివరకు కళ్లు, పెదవులు, నాలుకను కూడా వదల్లేదు. ఒంటిపై ఇలా లెక్కలేనన్ని పచ్చబొట్లు వేసుకుని.. చిరరికి అనుకున్నది సాధించింది. ప్రపంచంలోనే అత్యంధిక పచ్చబొట్టు కలిగిన వ్యక్తిగా ఆమె గిన్నిస్ రికార్డుకెక్కింది. ఆ కథేంటో చూద్దాంరండి.. అమెరికాకు చెందిన ఎస్పరెన్స్ లుమినెస్కా ఫ్యూయెర్‌జినా (36) ఒళ్లంతా పచ్చబొట్లతో గిన్నిస్ రికార్డ్ సృష్టించింది. దాదాపు 99.98 శాతం శరీరాన్ని ఆమె పచ్చబొట్లతో నింపేసింది. 'చీకటిని అందంగా మార్చడం' అనే థీమ్‌తో తన దేహాన్ని కాన్వాస్‌గా మార్చేసుకుంది. బ్రిడ్జ్‌పోర్ట్‌కు చెందిన ఈ మాజీ ఆర్మీ ఉద్యోగిని బాడీ మోడిఫికేషన్ పట్ల తనకున్న అభిరుచిని ఓ యూట్యూబ్ ఛానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించింది. నా బాడీ ఆర్ట్ ఈ సేకరణ. నేను ఎక్కడికి వెళ్లినా నాతో తీసుకెళ్ళే జ్ఞాపకాలను నేను ఇష్టపడుతున్నాను. నా బాడీ ఆర్ట్‌లో చాలా వరకు నా లైఫ్‌లో జరిగిన సంఘటనలే ఉంటాయి..టాటూపై నాకు ఎంత ఇష్టం ఉన్నా ఇదొక బాధాకరమైన అనుభవం. కొన్ని చోట్ల రిస్క్ చేసి మరీ వేయించుకున్నాను. నా బాడీపై ఉన్న అత్యంత ప్రమాదకరమైన మోడ్‌లలో ఒకటి స్కారా టాటూయింగ్. ఇది చాలా తీవ్రమైనది. నా నాలుకపై, నోటిలోని చిగుళ్ళపై కూడా టాటూ వేయించుకున్నాను. అందుకు నా నాలుకను రెండుగా చీల్చేసుకున్నానంటూ చెప్పుకొచ్చింది. తన ఒంటిపై ఇంకా కొన్ని చోట్ల ఖాళీలు ఉన్నాయట. వాటిపై పచ్చబొట్టు వేసుకునేందుకు ప్లాన్ చేస్తున్నానని చెబుతోంది.ఇక అందమైన డిజైన్ల పచ్చబొట్లతో శరీరాన్ని నింపేసిన ఈ యువతి అంకిత భావానికి గిన్నిస్ రికార్డ్ అధికారులు కూడా ఫిదా అయినట్లు ఉన్నారు. ఆమె శ్రమను ప్రశంసిస్తూ ఆమె పేరిట రికార్డును అందించారు. ఈ అరుదైన రికార్డ్ తనకు దక్కడంపై కృతజ్ఞతలు తెలిసింది.

## కేజ్రీవాల్‌కు మరోసారి ఎదురుదెబ్బ.. బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 23:మద్యం పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. సీబీఐ కేసులో బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు మరోసారి వాయిదా వేసింది. ఈ కేసులో సీబీఐ ఇంకా కౌంటర్ దాఖలు చేయకపోవడంతో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ధర్మాసనం తదుపరి విచారణను సెప్టెంబర్ ఐదో తేదీకి వాయిదావేసింది. లిక్కర్ పాలసీ సీబీఐ కేసులో ఢిల్లీ హైకోర్టు బెయిల్ తిరస్కరించడంతో కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై నేడు విచారణ జరిగింది. ఈ సందర్భంగా సీబీఐ కౌంటర్ దాఖలు చేయలేదు. విచారణ సందర్భంగా సీబీఐ ఉద్దేశపూర్వకంగానే ఆలస్యం చేస్తున్నదని కేజ్రీవాల్ తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ అన్నారు. ఈ క్రమంలో సీబీఐ కౌంటర్ దాఖలుకు గడువు ఇస్తూ విచారణను వచ్చే నెల 5కు కోర్టు వాయిదా వేసింది. ఈడీ కేసులో కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే సీబీఐ కేసులో బెయిల్ రాకపోవడంతో ఆయన తీహార్ జైలులోనే ఉంటున్నారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
04
శనివారం 24 ఆగస్టు 2024

చూసి ముర్వాలే

## బాలీవుడ్ స్టార్లను వెనక్కి నెట్టి.. ఇండియా నెం.1 హీరోగా మారిన ప్రభాస్!



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 23:రెబల్ స్టార్ ప్రభాస్ తాజాగా మరో ఘనత సాధించారు. ప్రముఖ మీడియా సంస్థ ఆర్మాక్స్ విడుదల చేసిన మోస్ట్ పాప్యులర్ మేల్ ఫిల్మ్ స్టార్ ఇన్ ఇండియా జాబితాలో జులై నెలకుగానూ అగ్రస్థానంలో నిలిచారు. బాలీవుడ్ స్టార్లు షారూక్ ఖాన్, సల్మాన్ ఖాన్, అక్షయ్ కుమార్‌లను వెనక్కి నెట్టి మరీ ఇండియా నెం.1 హీరోగా అవతరించారు. ఇక ఈ జాబితాలో రెండో స్థానంలో కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ ఉన్నారు. మూడో స్థానంలో షారూక్ నిలిచారు. ప్రభాస్‌తో పాటు ఈ లిస్ట్‌లో టాలీవుడ్ నుంచి పలువురు హీరోలు చోటు దక్కించుకున్నారు. వారిలో ప్రిన్స్ మహేశ్ బాబు నాలుగో స్థానంలో ఉంటే.. ఐదో స్థానంలో తారక్, ఏడో స్థానంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, తొమ్మిదో స్థానంలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఉన్నారు. ఆ తర్వాత ఆరో స్థానంలో అక్షయ్ కుమార్, ఎనిమిదో స్థానంలో సల్లూభాయ్, పదో స్థానంలో అజిత్ కుమార్ నిలిచారు. అటు కథానాయికలలో బాలీవుడ్ బ్యూటీ అలియా భట్ అగ్రస్థానం కైవసం చేసుకున్నారు. ఆ తర్వాత టాప్ -10లో వరుసగా సమంత, దీపికా పదుకొణె, కాజల్ అగర్వాల్, నయనతార, కత్రినా కైఫ్, త్రిష, కియారా అద్వాణీ, కృతి సనన్, రష్మిక మందాన ఉన్నారు.

### వయసుతో సంబంధం లేకుండా హాట్ షో..
## రెచ్చిపోయిన తెలుగు హీరోయిన్



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 23:తెలుగులో హీరోయిన్లలో చాలా మంది ఎంతో పద్దతిగా కనిపించేవారు. కానీ, ఇప్పుడు మాత్రం ఎక్కువ శాతం మంది భామలు అందాలను ఆరబోస్తూ రెచ్చిపోతోన్నారు. ఫలితంగా సోషల్ మీడియాలో షేక్ చేస్తున్నారు. అలాంటి వారిలో పూనమ్ బజ్వా ఒకరు. తాజాగా ఈ హీరోయిన్ వదిలిన ఫొటోలను మీరే చూడండి.

## బీచ్‌లో టాలీవుడ్ నటి స్కిన్ షో..
### ఇలా చేస్తోందేంటని ఫ్యాన్స్ షాక్



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 23 : ఓవైపు వయసు పెరుగుతుంటే టాలీవుడ్ బ్యూటీ లేడీ శ్రియ శరణ్ తన సొగసులు చూపించేందుకు ఆరాట పడుతోంది.రీసెంట్ గా ఈ అమ్మడు షేర్ చేసిన పిక్స్ యూత్ గుండెల్లో అగ్గి రాజేస్తున్నాయి.

### పెళ్ళికి ముందే ఐటమ్ సాంగ్‌లను
## రిజెక్ట్ చేస్తున్న శోభిత ధూళిపాళ్ల.?



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 23: టాలీవుడ్ నటి శోభిత ధూళిపాళ్ల మరికొన్ని రోజుల్లో అక్కినేని కుటుంబంలోకి అడుగుపెట్టబోతున్న విషయం తెలిసిందే. అయితే ఈ భామ పెళ్ళి కాకముందే ఫ్యూచర్‌లో తన సినిమాలు ఎలా ఉండాలో డిసైడ్ చేసుకుంటుంది. ఈ క్రమంలోనే సినిమాలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నాగ చైతన్యతో పెళ్లి అనంతరం స్పెషల్ సాంగ్‌లలో నటించనని చెప్పినట్లు తెలుస్తుంది. బాలీవుడ్ దర్శకుడు ఫర్హాన్ అక్తర్, రణ్‌వీర్ సింగ్ కాంబోలో వస్తున్న డాన్ 3 సినిమాలో ఐటం సాంగ్ కోసం శోభితను సంప్రదించగా.. ఈ ఆఫర్‌ను రిజెక్ట్ చేసినట్లు సమాచారం. అయితే ఈ సినిమా కోసం ఇంకా ఏదైనా రోల్ ఉంటే చేస్తాను అని శోభిత అడిగినట్లు తెలుస్తుంది.మరోవైపు నాగ చైతన్య, శోభిత ధూళిపాళ్ల డెస్టినేషన్ వెడ్డింగ్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. చైతూ ప్రస్తుతం తండేల్ సినిమాతో బిజీగా ఉండగా.. శోభిత పలు వెబ్ సిరీస్‌లలో నటిస్తుంది. ఈ సినిమాలు కంప్లీట్ అయ్యాక వీరిద్దరు వెడ్డింగ్ ప్లాన్ ఉంటుందని సమాచారం.



## మహానటిలో మోడ్రన్ యాంగిల్..
### కుర్రాళ్ల మతి చెడగొడుతున్న కీర్తి సురేశ్ హాట్ పిక్స్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 23 :టాలీవుడ్ లో ఒకే ఒక్క సినిమాతో తన పేరును మహానటిగా మార్చుకున్న బ్యూటీ కీర్తి సురేశ్ ఇప్పుడు సోషల్ మీడియాలో మాత్రం తన పేరును అందాల నటిగా మార్చుకుంటోంది.

## హీరో సూర్య రూ.120 కోట్ల విలువైన ప్రైవేట్ జెట్ కొన్నాడా..?



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 23.కోలీవుడ్ స్టార్ హీరో సూర్య ప్రస్తుతం కంగువ చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, గ్లింప్స్ మూవీపై అంచనాలను పెంచేశాయి. త్వరలోనే ఈ మూవీ అడియన్స్ ముందుకు రాబోతుంది. తమిళంతోపాటు తెలుగులోనూ ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. అలాగే డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో మరో కొత్త ప్రాజెక్ట్ కూడా స్టార్ట్ చేశాడు. ఇదిలా ఉంటే..ఇటీవల కొద్దిరోజులుగా సూర్యకు సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ సోషల్ మీడియాలో వైరలవుతుంది. అదెంటంటే.. హీరో సూర్య సొంతం ప్రైవేట్ జెట్ కొనుగోలు చేసినట్లు టాక్ వినిపిస్తుంది. అత్యంత అనుకూలమైన డస్సాల్ట్ ఫాల్కర్ 2000 జెట్‌ను సూర్య కొనుగోలు చేసినట్లు రూమర్స్ నెట్టింట హల్చల్ చేస్తున్నాయి. ఆ జెట్ ధర రూ.120 కోట్లు అని.. అలాగే కొన్ని అత్యాధునిక సాంకేతికత, భద్రతా సౌకర్యాలు ఉన్నట్లు తెలుస్తోంది.ఇప్పటివరకు తమిళంలో ఇలాంటి ప్రైవేట్ జెట్ ఏ నటుడు కొనుగోలు చేయలేదని.. కేవలం సూర్య మాత్రమే ఈ ప్రైవేట్ జెట్ సొంతం చేసుకున్నాడని టాక్ నడుస్తుంది. అయితే తాజాగా ఈ రూమర్స్ పై క్లారిటీ వచ్చింది. ప్రస్తుతం సూర్య గురించి వస్తున్న వార్తలలో ఎలాంటి నిజం లేదని.. అతడు ఎలాంటి ప్రైవేట్ జెట్ కొనుగోలు చేయలేదని సూర్య సన్నిహితులు అధికారికంగా ధృవీకరించారు. ప్రస్తుతం సూర్య తన నెక్స్ట్ ప్రాజెక్ట్స్ షూటింగ్స్ లో బిజీగా ఉన్నాడు.

## అనన్య అందాల ఊచకోత..టైట్ డ్రెస్‌లో పరువాలన్నీ బయటపెట్టేసి!



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 23: ఈ మధ్య కాలంలోనే సినీ రంగంలోకి ఎక్కువగా వారసులు ఎంట్రీ ఇస్తున్నారు. అయితే, అందులో కొందరు మాత్రమే సక్సెస్ అవడంతో పాటు కెరీర్‌లను సాఫీగా ముందుకు తీసుకు వెళ్తోన్నారు. అందులో సీనియర్ యాక్టర్ చుంకీ పాండే వారసురాలు అనన్య పాండే ఒకరు. తాజాగా ఈ పిల్ల వదిలిన ఫొటోలను మీరే లుక్కేయండి.

PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
RNI NO. T/TG/2024/ 1093 ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.